ఇంద్రాణి:—"Cattle"
బంగోలు పశుప్రదర్శనములు-వస్తుప్రదర్శనములు
1945 ఏప్రిల్ 25 నుండి 29 వరకు
జి. డబ్ల్యు. ప్రీస్టిలీదొరగారు, సి. ఐ. ఇ, ఐ. సి యస్.
(G. W. Priestly Esq , C.I E., I.C S.)
గవర్నరుగారి ఎడ్డైడుగారు ప్రారంభోత్సవము జరిపెదరు.
కొద్ది ప్రదర్శనశాలలు మాత్రమే కలవు . వివరములకు :
కార్యదర్శి, సంతసంఘము.

Reg No. 1118.
# ఆంధ్రపత్రిక
విడిపత్రికి ఒకఅణా.
Founder ; K. NAGESWARA ROW
VOL 32. THE ANDHRA PATRIKA MADRAS, SUNDAY, 8-4-1945 No, 7

316302

# స్వాతంత్ర్యానికి ఒక్కటే మార్గము

## నిర్మాణకార్యక్రమంగూర్చి గాంధిజీ ప్రకటన

బిర్లాభవనంలో, బిర్లాబిడ్డలతో సరిహద్దుగాంధి గఫర్ ఖాన్

### జాతీయవార ప్రాధాన్య వివరణము

బొంబాయి, ఏప్రిలు 6 : గాంధిమహాత్ముడు, నేటిసాయంకాలము ప్రార్థనానంతరము జరిగిన మహాసభలో ఉపన్యసించుచు స్వాతంత్ర్యసాధనముగా పార్లమెంటరీ విధానమును తాను మరచిపోగోరుచుండెననియు, స్వాతంత్ర్యసిద్ధికి నిర్మాణకార్యక్రమము తప్ప వేరుమార్గము లేదనియు నుడివెను.

హిందూస్థానీ భాషలో మాట్లాడుచు మహాత్ముడిట్లు చెప్పెను: నేను గుజరాతీవాడనైనప్పటికి హిందూస్థానీ జాతీయ భాషయగుటచే ఆ భాషలో మాట్లాడెదను. భారతీయులు దేవనాగరి, ఉర్దూలిపులను రెంటిని నేర్చుకొని, హిందువులకును, మహమ్మదీయులకును అర్థమగు హిందూస్థానీ భాషలో మాట్లాడవలెను.

జాతీయ వారోత్సవముల ప్రాముఖ్యమును వివరించుచు మహాత్ముడిట్లనెప్పెను: 26 సంవత్సరములనుండియు మనమీ జాతీయవారోత్సవములను జరుపుచున్నాము. ఆత్మశుద్ధికిని, చిత్తశుద్ధికిని మనమీ ఉత్సవములు జరుపుచున్నాము. ఈవార మిదివరలో ఉపవాసములతోను, హరితాళములతోను ప్రారంభమగుచుండెను. ఉపవాసములు, హరితాళములు చేయు అభిప్రాయమును నేనిప్పుడు వదలివేసితిని. అంతమాత్రముచేత ఈ వారోత్సవముల పవిత్రత యెంతమాత్రమును తగ్గదు. నిర్మాణకార్యక్రమము నందలి ప్రధానాంశము ఖద్దరుతో యిప్పుడు ఈ వారము ప్రారంభమగుచున్నది. మీరు స్వయముగా ఖద్దరు ధరించుట మాత్రమే గాక, యితరులను గూడ ఖద్దరుధారు లగునట్లు ప్రోత్సహించెదరని ఆశించుచున్నాను.

### స్వాతంత్ర్యమునకు ఒక్కటే మార్గము

భారతదేశమునకు స్వాతంత్ర్యము చేకూర్చగోరిన యెడలమన హృదయములు నిర్మలములుగా నుండవలెను. శాంతి, సత్యము, అహింసల ద్వారానే మనము స్వాతంత్ర్యము సాధింపగలము. దౌర్జన్యము, రక్తపాతము, పోరాటముద్వారా మనము స్వాతంత్ర్యము సంపాదింపగోరుచెడల నది మరియొక విషయము. శాంతియుతములగు మార్గములద్వారా స్వాతంత్ర్యము సాధించు పద్ధతి ప్రతిపురుషునికి, స్త్రీకి, శిశువుకు అందుబాటులోనున్నది. స్వయంకృషివల్ల మీరు దానిని సాధింపగోరు చెడల ఒక్కమార్గము తప్ప అన్యమేమియు లేదు. కొంతమంది పార్లమెంటరీ పద్ధతులను గూర్చి మాట్లాడుచున్నారు. ఆ పేరెత్తుట సైతము

(2 వ పేజీ చూడుడు)




# హానోవర్‌నుంచి జర్మన్ల ఖాళీ?

## ఆర్నెమ్‌లో మిత్రసేనల ప్రవేశం

లండన్, ఏప్రిల్ 6 : హానోవర్ పట్టణంనుంచి జర్మనులు ఖాళీచేస్తున్నారని అమెరికన్ అసోసియేటెడ్ ప్రస్ వార్త. బ్రెమెన్-హానోవర్ పట్టణాల మధ్యగల మార్గ్డి బర్గు, బర్లిన్‌నగరాలకు ముఖ్యద్వారాలు.

బ్రిటిష్ సప్తమ సైన్య కవచదళాలు రైన్ ప్రాంతంనుంచి 25 మైళ్ల దూరం ముందుకు పోగలిగినవి. మిత్రకవచ, విమానవాహక దళాలు వెసెర్‌నది ఒడ్డున చాలా స్థానాలను ఏర్పాటు చేసుకున్నవి.

వెసెర్‌నదీతీర స్థానాలకు చెమకగా వున్న మిండెన్ పట్టణం వశమైంది కాబట్టి, హానోవర్ రహదారిని మిత్రబలాలు యథేచ్ఛగా ఉపయోగించుకోవచ్చు. హానోవర్ జర్మన్ రైలుమార్గాలన్నిటికీ కూడలి స్థానం.

బ్రిటిషు అగ్రదళాలు హానోవర్‌కు ప్రస్తుతం 25 మైళ్లదూరంలో వున్నవి. జనరల్ బ్రాడ్లీసేనలు మధ్యరంగంలో కుదురుకొని 20 మైళ్లు ముందుకు పోగలిగినవి.

జనరల్ హాడ్జిసాంకుబలాలు పాడెర్‌బరన్ పట్టణం దాటి 22 మైళ్లు ముందుకు పోయినవి. వెసెర్‌కు 5 మైళ్ల దూరంలో వున్న బ్రిహెచెన్ అనే పట్టణాన్ని సమీపించినవి.

### ఆర్నెమ్‌లో ప్రవేశం

ఏవిధమైన శత్రు ప్రతిఘటనను ఎదుర్కొనకుండానే మిత్రసేనలు ఆర్నెమ్ నగరంలో ప్రవేశించినవని మిత్ర అధీనం కింద పనిచేసే డచ్చిరేడియో ప్రకటించింది. ఐజే, ఈవార్త అధికార పూర్వకంగా గృవపడడం లేదు.

లాంగెన్‌సాల్జా పట్టణం వద్ద వున్న జర్మన్ విమానాశ్రయం సమీపంలో మిత్ర పారాషూట్ దళాలు దిగినవని జర్మన్ న్యూస్ ఏజెన్సీవార్త. జనరల్ పాటన్ 18 వ కాల్బలం గోథాపు 7 మైళ్లు ఉత్తరంగా చేరింది.

వర్జ్‌బర్గువద్ద ఘోరయుద్ధం జరుగుతున్నది. కొండ్రూపట్టుకున్న మిత్రసేన నెక్కర్‌నదిని చేరింది.

హాలెందులో లింగెన్ పట్టణ ప్రాంతంలో జర్మనులు బ్రిటిషుసేనలను వెనుకకు నెట్టివేయగలిగారు.

హానోవర్‌కు మిత్రబలాలు ప్రస్తుతం 20 మైళ్ల దూరంలోమాత్రమే వున్నవి.

## అ. భా. సర్వీసులు

### భారతీయేతరులను చేర్చుకొనరాదు

వేవెలు, ఎమెరీలకు సర్వ్రు కేబిలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: సర్వ్రుకమిటీ సమాలోచనలు నేడు సమాప్తమైనవి. సభ్యులు గావించిన ఈ క్రింది తీర్మానమును సర్వ్రుగారు కేబిలు ద్వారా వేవెల్ ప్రభువు, ఎమెరీగారల కందజేసిరి. సాధ్యమైనంత త్వరలో ఈ దేశమునకు స్వపరిపాలనము వాగ్దానము చేయబడి యుండుటచే ఐ. సి. ఎస్., ఐ. పి ఎస్. మున్నగు ఉద్యోగపదవుల ఇండియా మంత్రి భారతీయేతరులను చేర్చుకొనరాదని ఈ సంఘము గారు అభిప్రాయపడుచున్నారు. ఎందువల్లనగా, తగిన సమర్థతకల అభ్యర్థులు ఈ దేశములోనే లభించుచున్నారు. ఈ ఉద్యోగ శాఖలలో భారతీయేతరులను చేర్చుకున్నయెడల భావి రాజ్యాంగ విధానమును అమలు చేయుటకు ఆంతరాయములు కలుగును.

కమిటీవారి సమాలోచనలు నేడు సమాప్తమైనవి. కమిటీవారి సలహాలకు తేడు విడుదల చేసెదరని అనుకొనుచున్నారు. (అ. ప్రె)

## బర్లిన్‌పై విజృంభణకై సోవియట్ల సంసిద్ధత

### వియన్నా ప్రాంతంలో రష్యనుల పోరాటం

లండన్, ఏప్రిలు 6: రష్యన్ అగ్రదళాలు 32 మైళ్ల దూరంలో మాత్రమే నుండు బర్లిన్ మీద మార్చ్ జుకోవు బలాలు దెబ్బతీయ సిద్ధంగా నున్నవాయని సైనిక వర్గాలలో ప్రశ్నింపబడుతోంది. రష్యన్ విజృంభణ ఆసన్నం కానున్నదని సైనిక పరిశీలకుడు మాస్కో పత్రికలవారికి తెలిపాడు. జుకోవునేనలు ప్రారంభింపనున్నయీ దాడి విషయమై బర్లిన్ ప్రజలు చాలాభయపడుతున్నారు.

### వియన్నా ప్రాంతంలో సోవియట్ల పోరాటం

వియన్నా దక్షిణ జిల్లాలలో రష్యనులు నేడు స్థిరంగా కాలూనుకొని, ఆస్ట్రియా ముఖ్యపట్టాన్ని చుట్టుముట్టే ఉద్దేశ్యంతో పశ్చిమ తూర్పుదిశలుగా పోరాటం సాగిస్తూ ఉన్నారు; జర్మనులు ప్రతి అడుగునకూ అతిమొండిగా పోరాడుచున్న కారణమున సోవియటు బలాలు ముందుకు పోవడం సులభమైన పనిగాలేదు. రెండు సేనలు యిప్పుడు హోరాహోరిగా పోరాడుతున్నయి. సోవియట్ల దాడివల్ల వియన్నాకు యీశాన్యాన సమీపంలో నుండే ఆస్పెరన్ విమానాశ్రయానికి ముప్పు ఏర్పడుతోంది (అ. అ. ప్రె) మార్చల్ టోల్బుఖిన్ సేనలు మార్చల్ మాలినోవస్కీ బలాలు వియన్నాపై ఉచ్చును బిగింపచేస్తున్నయి. వియన్నా పూర్తిగా ధ్వంసమైనా సరే సాధ్యమైనంత కాలం రష్యను బలాలను ఆపియుంచమని జర్మన్ అధికారులు తమసేనలకు ఉత్తరవుచేసినట్లు తెలుస్తోంది. నగర పరిసర ప్రదేశములలో యిప్పటికే పెద్దపోరులు లేస్తున్నయి. అయితే నగరంమధ్యలోమాత్రం జర్మనులు తమ మందుగుండు కోశాలను నాశనంచేసినట్లు యింకావరకు వార్తలులేవు

### సారాజెవు ఆక్రమణ

మార్చల్ టిలోవిచ్‌లు గోస్పిక్, సారాజేవు పట్టాలను ఆక్రమించుకొని గొప్ప విజయమును సాధించాయి. ఈ స్థలాల్లోనే వెనుకటి మహాయుద్ధం ప్రారంభమైనది. జర్మనులకు సహాయ్యపడుచున్న జనరలు డ్రాజామిహైలోవిచ్ గారు యిటీవల కొన్నాళ్లవరకు యీ సారాజెవో పట్నంలోనే ప్రధాన కార్యాలయం ఉంచుకొని యుండెను. అతడిపుడు తన కొద్ది సేనలతో ఇటలీకిగాని లేదా జర్మనీకిగాని జల్లిపోవలానికి ఉపక్రమిస్తున్నాడు.

(2-వ పేజీ చూడుడు)

# పసిఫిక్‌రంగంసేనాధిపతులు

## పదాతిదళాలకు మెకార్థర్ సర్వసేనాని

### సంయుక్తసైనికదళాలకు బిసెన్ హోవర్?

వాషింగటన్, ఏప్రిల్ 6: పసిఫిక్ రంగంలోని పదాతి దళాలకు జనరల్ మెకార్థర్ నాకాదళాలకు అడ్మిరల్ నిమిట్జ్ సర్వసేనానులుగా నియమింపబడినట్లు అమెరికా ప్రభుత్వ ప్రకటన తెలుపుతూ ఉంది.

జపాన్ యుద్ధరంగంలో మిత్రసేనల ప్రధాన సేనాని నియామకం గురించి వాషింగ్‌టన్‌లో అనేకవిధాల అనుకుంటున్నారు. జర్మనీ యుద్ధం పూర్తికాగానే బిసెన్ హోవర్ మిత్ర ప్రధాన సేనానిగా నియమింపబడవచ్చునని ఇక్కడ కొందరు భావించుతూ ఉన్నారు.

### 'గంటప్పటిలో అమెరికన్ బలాలు మారగలవు'

జార్జి మార్షల్ సూచన

వాషింగటను, ఏప్రిల్ 6: యూరప్ యుద్ధరంగంనుంచి పసిఫిక్ రంగానికి అమెరికన్ సేనలను ఒకే ఒకగంట వ్యవధితో మార్చగలమని అమెరికన్ సైనిక శాఖాధిపతి జనరల్ జార్జి మార్షల్ తెలియజేస్తున్నాడు. ఇప్పటికి సంవత్సరంనుంచి అమెరికన్ యుద్ధశాఖ ఈ విషయమై శ్రద్ధ వహిస్తున్నదనికూడా అన్నాడు. యూరప్ యుద్ధం సమాప్తమైన తక్షణమే పెనామా, నూయజు కాల్వలద్వారా అక్కరకుసరమైన సాధనసంపద పసిఫిక్‌రంగానికి తరలిపోతుందట.

### అపకాశానికై జపాన్ నౌకాబలాల నిరీక్షణ

మాజీ నౌకాదళాధిపతి సూచన

లండన్, ఏప్రిల్ 6 : అడ్మిరల్ సాంకిచీబభాషీ జపాను ప్రభుత్వంలో మాజీ నౌకాదళాధిపతి, ఇతడు ఇలా ప్రకటిస్తున్నట్లు జపాన్ వార్తా సంస్థ తెలియజేస్తున్నది: "మిత్రరాజ్య కూటములను భిన్నాభిన్నం చేయడానికి జపాను నౌకాబలం అవకాశంకోసం ఎదురుచూస్తున్నది. జపాన్ నౌకలకు మిత్ర నౌకాబలాలతో సరిసమానమైన విమాన బలాధిక్యత ఏర్పడినప్పుడు, జపాను యుద్ధనౌకలు, విమానవాహక నౌకలు, క్రూయిజర్లు శత్రు నౌకలపై ఒక్కుమ్మడిగా పునర్విజృంభించ గలవు".

# "సామ్రాజ్యవాదం పోతేనే శాశ్వత శాంతి"

## శాన్‌ఫ్రాన్సిస్కో సభకు భారత ప్రజాప్రతినిధులను పంపనందుకు లండనులో నిరసనసభ

లండన్, ఏప్రిల్ 6: శాన్ ఫ్రాన్సిస్కో సభలో భారతదేశ ప్రజా ప్రతినిధులకు స్థానం ఇవ్వనందుకు ఇక్కడ నిరసనసభ కాక్స్‌హాలులో భారతీయ మండలుల ఫెడరేషన్ యనుజమాన్యం కింద జరిగింది. బర్మా, సింహళ ద్వీపం, ఆఫ్రికాలకు చెందినవారు ప్రసంగించారు; డాక్టర్ గంగులీగారు సభకు అధ్యక్షత వహించారు. గంగులీగారు తమ అధ్యక్షోపన్యాసంలో భారతదేశం అవసరకార్యకలాపాలు ఏర్పడినప్పుడు ఇదివరకు నుంచే అధినివేశ ప్రతిపత్తిని అభిలషిస్తున్నదని చర్చిల్ చెప్పిన విషయాన్ని జ్ఞప్తికి తెస్తూ ఇలా అన్నారు.

"లండన్, శాన్ ఫ్రాన్సిస్కో సభలో జరిగే తంతు నిమిత్తమే, ఇండియా ప్రభుత్వం ముగ్గురు కీలుబొమ్మలను ప్రతినిధులుగా పంపించింది."

భారత నావికా సంఘ నాయకుడు సూరతాలీగారు ఈ కింది తీర్మానాన్ని ప్రతిపాదించారు.

"శాన్ ఫ్రాన్సిస్కో సభను ఇండియా ప్రభుత్వం తమకు వచ్చిన ప్రతినిధులను పంపించుటకు ప్రభుత్వ చర్యను ఖండిస్తున్నాము. ఈ ముగ్గురు పరపరపగా పరాభూతమైన ఇండియా ప్రభుత్వం తరపున వచ్చినవారే గాని, తదితరులు గారని మిత్రరాజ్యాలకు హెచ్చరిక చేస్తున్నాము"

నాయకులను విడుదలచేయాలనీ, ఇండియాలో జాతీయప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనీ కూడా సభికులు కోరారు. ఆసియా, ఆఫ్రికా ఖండాల దాస్యప్రజల ప్రతినిధులు శాన్ ఫ్రాన్సిస్కోకు ఆహ్వానించడం అవసరమనీ, సామ్రాజ్యవాదం నమసిపోతేనేగాని శాశ్వత ప్రపంచ శాంతి సాధ్యంకాదనీ హెచ్చరించారు. దాస్యంలోవున్న ప్రజలందరికీ స్వాతంత్ర్యాన్ని ఏర్పాటుచేయాలని సూచించారు.

### భారతదేశ ప్రాతినిధ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6: శాన్ ఫ్రాన్సిస్కో సమావేశానికి వెళ్లే భారత రాయబార వర్గంలో మార్పులు ప్రవేశపెట్టవలసిన అవసరంలేదని కేంద్రశాసనసభలో సర్ ఓలాఫ్ కరో, టి. ఎస్. ఎ. చెట్టియార్ గారి ప్రశ్నకు సమాధానంఇస్తు తెలియజేశారు.

భారత ప్రతినిధులు ఆ సమావేశంలో నిర్వహించవలసిన పాత్రవిషయమై ఇండియా ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేయబోతున్నట్లు ఆచార్య రంగాగారి ప్రశ్నకు సమాధానంగా సర్ కరో అన్నాడు.

ప్రశ్న : ప్రతినిధులు ఏలక్ష్యాలు మనసులో ఉంచుకొని పనిచేయాలని ప్రభుత్వ అభిప్రాయం?

జవాబు : డంబర్టన్ ఓక్సు సూచనలనుసరించి, భారతదేశం తన యుద్ధకృషి, లక్ష్యాలు, ఆశయాల కర్హమైనట్టి పాత్రను వహించగల ప్రపంచసంస్థను ఏర్పాటు చేయడానికి వీరు ప్రయత్నిస్తారు.

రంగా : భారత ఆశయాలను తెలుసుకోడానికి ప్రభుత్వం ఏంచర్య తీసుకున్నది :

కారో : శాసనసభలు, పత్రికలు, ప్రసంగాల ద్వారా భారత ఆశయాలను తెలుసుకోడానికి ప్రభుత్వానికి అన్ని అవకాశాలు ఉన్నవి.

రంగా : అమెరికా వలసల విషయంలో వర్ణసమస్య విషయంలోనూ రాజకీయ, రక్షణవిషయాల్లో ప్రాంతీయ సంఘాల నేర్పాటు చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు వార్తలు వచ్చినవి. ఈ విషయంలో ప్రభుత్వంవారు ఏమిచర్య తీసుకుంటున్నారు? ప్రతినిధులకు ఎలాంటి సలహాలు నిచ్చారు?

కారో : ప్రభుత్వం అవసరమనుకొన్న చర్యలన్నింటినీ తీసుకున్నది. ప్రతినిధి వర్గానికిచ్చిన సూచనలను వెల్లడించవీలులేదు.

# రష్యాతో మిత్రరాజ్య ఘర్షణ

## ఏర్పడుతుందని నాజీల గొంతెమ కోరిక!

లండను, ఏప్రిల్ 7: త్వరలోనే రష్యాకు, మిగతా మిత్రరాజ్యాలకు మధ్య ప్రధాన సంఘర్షణ ఏర్పడే అవకాశం వున్నదని హిట్లర్, అతడి సలహాదార్లు అభిప్రాయ పడుతున్నారు. అల్లాంటి పరిస్థితి ఏర్పడితే, దాన్ని పూర్తిగా వినియోగించుకోడానికి నాజీలు జాగ్రతగా ముందుగానే ప్లానులు వేసుకునే వున్నారు. గతవారాంతం తర్వాత నాజీలు జరిపిన చర్యలన్నిటినీ పరిశీలించిన మీద ఈ విషయం స్పష్టమైంది. "సుప్రీమ్ వార్ కౌన్సిల్లో" ఈస్టర్ సెలవలకు ముందుగా జరిగింది. మిత్రరాజ్యాలకు లొంగకూడదనీ, చాలా కాలంపాటు దేశమంతటా గోరిల్లాయుద్ధం సాగించాలనీ సభలో నాజీలు నిర్ణయించారు. సంధి యత్నానికై స్విట్జర్ హోస్ ప్లాన్‌హోలో జరిపిన రాయబారాల వైఫల్యాన్ని గురించికూడా చర్చించారు.

సైనికరీత్యా పరాజయం తప్పదనీ, రాజకీయ పరిస్థితిని చక్కబరుచుకోవడం అవసరమనీ నిర్ణయించారు.

## వేలూరుజైలుకు డాక్టరు

### పట్టాభిగారి మార్పు

గుంతకల్లు, ఏప్రిల్ 7 : కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టరు భోగరాజు పట్టాభి సీతారామయ్యగారు ఈ రోజు ఉదయం 9 గంటలకు బొంబాయి మద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణంచేస్తు ఇక్కడికి చేరారు. అధికారులు వీరిని ఆరోగ్యకారణంమీదుగా వేలూరు జైలునుకు తీసుకుపోతున్నట్లు తెలుస్తున్నది. ఆరోగ్యంగానే యున్నారు. కొద్దిగా చికిత్కనట్లు కనిపించారు. (స్వ. వి.)

## వ్యవసాయ కళాశాల

### బాపట్లలో స్థాపించెదరు

మద్రాసు, ఏప్రిలు 7: ప్రభుత్వమువారు వ్యవసాయకళాశాలనుబాపట్లలో స్థాపింపదలచినట్లు రూఢిగా తెలియుచున్నది.

సంతానం తప్పక కలుగును
మందు ఖరీదు రూ. 3 లు మాత్రమే
వివాహం విన తర్వాత చాలాకాలంవరకు బిడ్డలు కలుగని స్త్రీలు మా మందును వరసగా యేడు రాత్రులు పుచ్చుకొన్న సంతానవతు లగుదురు. 7 రోజులు భర్తసంబంధం లేకుండ మా "ప్రెగ్నాల్"వాడవలెను. 8వ రాత్రినుండి నియమం అక్కరలేదు. ఆమె గర్భవతియగును. ఈ మందు చేలమంది స్త్రీలకు సంతానభిక్ష పెట్టింది.
ఒక "ప్రెగ్నాల్"సీసాలో 7 మోతాదులుండును.
వెల రు. 2/8/- పోస్టేజి రు. 0-9-0 చేరు.
ఆర్డర్లను యీదిగువ అడ్రసుకు పంపుకోండి:—
లేడీ డాక్టర్, జెనానా దవాఖానా,
సి. డి. టి. పో. బా. 34, ఢిల్లీ. 1 (2-30)
LADY DOCTOR, ZENANA DAWA KHANA,
C. D. T. Post Box 34, DELHI.

అశోకా అమ్లా హేర్ ఆయిల్
యిది సక్రమ ఆయుర్వేద పద్ధతిని, అమలక, భృంగ, బ్రహ్మి, యిత్యాది అపూర్వ వనస్పతులవల్లను, నేటియ ఆత్రశుపులవల్లను - తయారైనది. మెదడునకు - కన్నులకు మంచి గుణమిచ్చును. కురులను పెంచును - మరియు - మనోహర పరిమళము నొసగును - నకలు చక్కములను కొన్న యడల ఆశాభంగము తప్పదు.
విజయా కెమికల్సు - తిరువన్నామలై

## ప్రకటన

పట్టణములో మా ఆంధ్ర దిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంత బాధ్యతపై అమ్ముటకు శ్రీ ముద్దు నరసింహారావుగారిని శ్రీ పి. శివరామయ్యగారి స్థానే మా న్యూస్ వెండరుగా ది 6-4-1945 నుండి నియమించితిమి.

మేనేజరు.

## గంటలపంచాంగం

పార్థివ సం॥ అధిక చైత్ర బ॥ ఏకాదశి 1945 సం॥ ఏప్రిల్ 8 ఆదివారం

ఆ॥ ఏకా॥ తె 4-43 గని రా 2-54 వర్జ్యం ఉ॥ 7-32 మొ 9-5 కు.

బ॥ ద్వాదశి ఏప్రిల్ 9 సోమవారం సో॥ ద్వా॥ రా 2-41 శత రా 1-39 వర్జ్యం ప॥ 9-40 మొ 11-11 వరకు.

## ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ అధిక చైత్ర బ॥ ఏకాదశి ఆదివారము

## కలవరింతలు

మిత్రరాజ్య మండలిలో పొడమూపిన విభేదాలమూలంగా శాన్ ఫ్రాన్సిస్కో సమావేశం అనుకున్నాటికి జరగదేమోనని సంశయించినవారు లేకపోలేదు. ఒక వేళ జరిగినా రసాభాసమే తప్ప, ప్రస్తుత పరిస్థితుల్లో ఈ సమావేశం వల్ల సాధించబడే మహత్ప్రయోజన మేమీవుండ దని 'డెయిలీ మెయిల్' 'న్యూస్ క్రానికల్' మొదలైన ఆంగ్లపత్రికలే అక్షింతలు చల్లుతున్నవి. అయినా, ఈసభకు ముందు జరగవలసిన తంతు యావత్తు యథావిధిగా జరపబడుతూనే వుంది. శాన్ ఫ్రాన్సిస్కో సమావేశంలో పాల్గొనబొయ్యే బ్రిటిషుసామ్రాజ్య అధినివేశ ప్రతినిధుల నాటకం లండనులో అప్పుడే ప్రారంభమైంది. ఈ నాటకంలో ఇండియాకూడ ఒక పాత్ర ఈ బడిందీ. తగుదుమమ్మా అని ఇండియా తరఫున బయలుదేరిన ముగ్గురు ప్రతినిధులలో సర్ ఫెరోజ్ ఖాన్ నూన్ గారప్పుడే పాత్రధారణకు తమ అర్హతను నిరూపించుకుంటున్నారు. సామ్రాజ్య మహాసభా రంగస్థలం మీద సర్ ఫెరోజ్ గారు ప్రదర్శించిన వాచికాభినయానికి భారతీయులు ఆశ్చర్యం చెందబోరు. శాన్ ఫ్రాన్సిస్కో ప్రాతినిధ్యాన్ని గురించి రైట్ ఆనరబుల్ శ్రీనివాస శాస్త్రివంటి మితవాద నాయకుడే ఇటీవల ఇట్లా అన్నాడు: శాన్ ఫ్రాన్సిస్కో సభకు నియమించబడినప్రతినిధులుముగ్గురూఇండియా కార్యదర్శితరఫున నా రాజప్రతినిధి తరఫునా మాట్లాడేవారు. బ్రిటిషుప్రభుత్వానికి పక్కతాళం వేసేవారు. ఆ పని వారి చేతనే జరగనిస్తాము. భారతప్రజా శయాలకూ ప్రభుత్వోద్దేశాలకూ పశ్చిమోత్తర ధ్రువాలు కున్నంత ఎడమున్నది...భారతజాతి పక్షాన సాధికారంగా మాట్లాడ జాలిన గాంధీజీ నెహ్రూలకు ఈసభలో స్థానంలేకపోవట-దైవదుర్విపాకమే. ప్రజలకూ ప్రభుత్వానికీ మధ్య ఈ వైరుధ్యం ఒక్క ఇండియా విషయంలో తప్ప ప్రపంచంలో మరెచ్చటా ప్రత్యక్షం కాలేదు."

భారతప్రభుత్వము వారి చేత నియమించబడిన ప్రతినిధులు ముగ్గురూ, వీరినిగురించి శ్రీ శ్రీనివాసశాస్త్రిగారు వెలిబుచ్చిన ఆశలకు భంగం కలిగించరని సర్ ఫెరోజ్ ఖాన్ నూన్ గారు తమ తొలి ప్రసంగంలోనే రుజువు చేశారు. మీ రెక్కడ భారత ప్రజాప్రతినిధులయ్యా అని ఎవరెక్కడ ఆక్షేపిస్తారో అన్న భయంతో కాబోలు సర్ ఫెరోజ్ గారు సభావేదికపై నిలచి, రొమ్ము చరచి, "మేము ఈ సభకు భారతదేశం పక్షాన ప్రతినిధులుగా వచ్చినామేగాని బ్రిటిషుప్రభుత్వం తరఫున రాలేదు. శాన్ ఫ్రాన్సిస్కో సభకు కూడా ఇదే హోదాలో వెళ్లుతాము" అన్నారు. సభలో తక్కినవారి మాట ఏమైనప్పటికీ సర్ ఫెరోజ్ ఖాన్ గారు ఈమాటలద్వారా తమకు తామే నవ్వుకొనివుండాలి. కాదూ మరి? ఎంత ఘనంగా చెప్పుకొనదలచినా సర్ ఫెరోజ్ ఖాన్ ప్రభృతులు భారతప్రభుత్వపు జోహుకుములేగాని అంతకు మించిన హోదావీరికి లేదు. భారతప్రభుత్వం బ్రిటిషుప్రభుత్వానికి తాబేదారీయే గాని భారతప్రజా ప్రతినిధి సంస్థగా చెప్పవీలులేదు. భారతశాసనసభలో రోజుకు ఒకటి రెండేసి మారులుచొప్పున ప్రభుత్వం ఓడించబడిన సంగతిని సర్ ఫెరోజ్ గారింత త్వరలో మరిచిపోవటం అసంభవం. అంతేగాదు, ఆర్థికబిల్లుపై జరిగిన చర్చలో భారతశాసనసభలో యూరోపియను సభ్యులు తప్ప మిగతా సభ్యులు

## ప్రకటన

నజరానాకు భూమి

అన్నవేవరపేట యెస్టేటు పేర్ల చింతలపూడెం గ్రామంలోని సుమారు యి 145-0 లు పరిమితిగల కమ్మపిట్ట అనే భూమి సుబేదార్ జమీందారుగారికి రు 375/-లు శిస్తున్ను పెన్షనులున్ను వెళ్లించే పద్ధతిని నజరానాకు రాయితీహక్కులతో యివ్వబడును. కావలసినవారు 20-4-45 తేదీలోగా పెండరు దరఖాస్తులు యీ క్రింది అడ్రసుకు పంపుకోవలెను.

అన్నవేవరపేట, శనివారపేట వైరా యెస్టేట్ల జమీందారువారి ఆఫీసు, శనివారపేట, ఏలూరుద్వారా. పశ్చిమగోదావరి జిల్లా.

## నోటీసు

మద్రాసు సిటీ సివిల్ కోర్టు
ఓ. ఎస్. నెం. 25 ఆఫ్ 1943
ఐ. ఏ. నెం. 195 ఆఫ్ 1945

వాదులు:— కే. ఎం. సుబ్బస్వామిశెట్టి, డి. రామనాథంశెట్టి.

ప్రతివాదులు:— కూరపాటి కొండయ్యశెట్టి. యితర యిద్దరు.

కూరపాటి వెంగయ్యశెట్టిగారికి, కావలి.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, సదరు దావాలో నిన్ను 4 వ ప్రతివాదిగా చేర్చుటకు దాఖలుచేసిన పిటీషను 11-4-45 పగలు 11 గంటలకు వాయిదా వేయబడినది. ఆరోజు నీవు హాజరుకానిచో నీపరోక్షమున పిటీషను పరిష్కరింపబడును.

వి. రాధాకృష్ణయ్య,
వాదులతరపు అడ్వకేటు.

## మెండరు నోటీసు

తూర్పు గోదావరి జిల్లాబోర్డు తాలూకా బోర్డు పనులకు సంబంధించిన మెయింటెనెన్సు పనులకు 1945-46 సంవత్సరమునకు సీల్డు టెండర్లు తూర్పుగోదావరి జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసులో ది 20-4-1945 సంవత్సరము తేది సాయంకాలము 4 గంటలవరకు ఆఫీసు వున్నరోజులలో పుచ్చుకొనబడును. సదరు టెండర్లు జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసులో 20-4-1945 తేది పగలు 11 గం॥ 4-15 ని॥లకు తెరువబడును. సదరు టెండర్లకు సంబంధించిన యితర వివరములు, షరతులు వగైరా సదరు ఆఫీసువద్ద ఆఫీసువుండే రోజులలో దొరకును.

జిల్లాబోర్డు యింజనీరు,
తూ॥ గో॥ జిల్లాబోర్డు, కాకినాడ.

## కావలెను

నరసాపురం సహకార భూమితనఖా బ్యాంకు వేతన కార్యదర్శిగా పనిచేయుటకు యీ దిగువ అర్హతలుగల అభ్యర్థులు కావలెను. స్కేలు రు 50-2½-60. ఒకసంవత్సరాంతమందు ఉద్యోగము ఖాయమొనర్పబడును.

### అర్హతలు

1. బి. ఎ., లక బి. కామ్., లేక బి. యస్. సి.
2. కో-ఆపరేటివు శ్రేయినింగు.
3. బుక్కు కీపింగు, బ్యాంకింగు, కో-ఆపరేషను, ఆడిటింగుపరీక్షలు ప్యాసైవుండవలెను.

బి. కామ్ ప్యాసైనవారైన కో-ఆపరేటివు శ్రేయినింగు అవసరము లేదు.

అభ్యర్థులకు బ్యాంకులో ప్రవేశించునాటికి 30 సం॥ కన్న వయస్సు మించి వుండరాదు.

దరఖాస్తులు 20-4-1945 తేదీలోగా యీదిగువ అడ్రస్సుకు పంపవలెను.

శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు,
ప్రెసిడెంటు,
నరసాపురం సహకార భూమితనఖా బ్యాంకు,
కవిటం P.O. (Via) పాలకొల్లు.

## లకోటా ప్రశ్నలు

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీళ్లుచేసి పంపిన దేవీమహిమనే ఫలితములు వ్రాసి మీసీళ్ల కవరుసహా పంపుటకు రు 2/- సంవత్సరఫలితం నెలలవారీ రు 3/-.
పండిత నేమాని సోమేశం కర్మ, కాకినాడ.

కోరా
నాటేసే పార్కిటాక్
పలవేంట్రుకలనుపెంచును

మీటి టుటాక్

ఇది గర్భిణులకు అప్రయోజకము. ఆప్రయోజకము, గర్భస్రావము దుష్ఫలితములను పరిహరించి సుఖప్రసవమును కలిగించును. తల్లిశిశువుల ఆరోగ్యమును సంరక్షించును. గర్భసంరక్షణ భేషజములలో అత్యుత్కృష్టమైనది

[illegible]

# అంగీకారమగు రాజ్యాంగవిధానము

## అల్లమా పుష్కుకి తయారుచేయుచున్నాడట

### చట్టసభ్యులకు తంతి

బొంబాయి, ఏప్రిల్ 5: "భారతదేశము నందలి అన్నిపక్షములవారికి అంగీకారమగు ఒక రాజ్యాంగ విధానమును నేను తయారుచేయుచున్నాను. 1945 సం॥ ఆగస్టులోపుగా దానిని బ్రిటిషు ప్రభుత్వమువారికి సమర్పింప వీలవునని నమ్మకముగా తలచుచున్నాను. కనుక రాయబారములు జరుగు వీలున్న స్వయాపములో అందరిచేతను అంగీకరింపబడిన ఒక రాజ్యాంగ విధానము సమర్పింపబడువరకు మీరు వేచియుండవలసినదని" అని సుప్రసిద్ధ బ్యారిస్టర్ నాయకుడగు అల్లమామహమ్మదీగారు 29 కోట్లమంది భారతీయుల పక్షమున చట్టసభ్యులు అమెరికా, చైనా ప్రభుత్వములకు కేబిలుపంపియున్నారు. 'గత ఆగస్టు 15 తేదీన రాజప్రతినిధి గాంధిమహాత్ముని కి గ్రాసిన లేఖ నాధారము చేసికొని నే నీ రాజ్యాంగ విధానమును తయారు చేయుచున్నాను. జాతి, మతములపై నాధారపడు మైనారిటీల క్షేమమునకు, నిమ్నజాతుల క్షేమమునకు యోగ్యములైన యెడలను, సంస్థానముల యెడల బ్రిటను నిర్వహింపవలసిన బాధ్యతలకు తగినరక్షణ లేర్పరిచిన యెడలను యుద్ధం పరిసమాప్తియైనతరువాత భారతదేశమునకు స్వాతంత్ర్యమొసంగెదరని ఆ లేఖలో రాజప్రతినిధి తెలిపియుండెను. ఈ వరతులకు అనుగుణ్యంగానే నేను రాజ్యాంగ విధానము తయారు చేయుచున్నాను. ఆగస్టు 15 వ తేదీలోపుగా నే నీ రాజ్యాంగ విధానమును సమర్పింపగలను. రాజ్యాంగ విధానం విషయమై ఒడంబడికకు రావలసిన దని నేను కాంగ్రెసువారికిని, ముస్లిమ్‌లీగువారికిని, గావించిన ఉద్బోధను వ్యర్థము కాదనియు, వారు ఉత్తరోత్తరా ఒడంబడికకు వస్తుందనియు చెప్ప సాహసించుచున్నాను. అని తన కేబిలులో అల్లమామహమ్మదీగారు తెలుపుచున్నారు.

కేబిలు ప్రతులు సోవియెట్, ఆస్ట్రేలియా, జార్జి బర్నార్డు షా మున్నగు బ్రిటిషు రాజకీయ వేత్తలకు గూడ పంపబడినవి.

# వెంటనే నాయకుల విడుదల చేయవలెను

## అ. భా. కిసానుసభ తీర్మానము

క్షేత్రకోన, (బెంగాల్) 5: రాజకీయ ప్రతిష్టంభనా పరిష్కారమునకై ఆందళనకుముఖముగా పనిచేయు కీలకులకుగాను రాజకీయఖైదీ లందరిని వెంటనే షరతు లేమియు లేకుండ విడుదల చేయవలెను. జాతీయైక్యతపై నాధారపడు శాశ్వతిక ప్రభుత్వమును కేంద్రమునం దేర్పరుపవలెను. రాష్ట్రములలో ప్రజాప్రతినిధి ప్రభుత్వము లేర్పరుపవలెను అను తీర్మానమును నేడిచ్చట ప్రారంభమైన అ. భా. కిసాను సభవారు గావించిరి.

సభకు భారతదేశ మంతటినుండియు 700 మంది ప్రతినిధులు విచ్చేసిరి. సభకు వచ్చిన ప్రేక్షకులలో అరకాన్ క్షత్రియులు, మణిపూరు, సింధు కిసాన్ నాయకులు పంజాబు, మహారాష్ట్రము సం॥ రాష్ట్రము, బెంగాలు స్త్రీ కిసాన్ ప్రచారకురాండ్రు కలరు.

ఉదయం సభవారు చిమూర్, ఆష్టి కేసు ఖైదీల విషయమై ఒక తీర్మానమామోదించిరి. ఔమును, అంటుబాడ్డ్యములు ప్రబలముగా నుండిన సంవత్సరమున మరణించిన కిసాన్ ప్రచారకుల యెడల సానుభూతి ప్రకటించిరి. కులశేఖరపట్నం కేసులో ఉరిశిక్ష విధింపబడిన రాజగోపాలన్, కాశీరాజన్‌గారి శిక్షలను యావజ్జీవ కైదుగా మార్చవలెనని మరియొక తీర్మానములో సభవారు కోరిరి. (అ. ప్రె.)

# కాంగ్రెసు మంత్రివర్గాలిప్పుడు కావు

## విశ్వనాథదాసుగారి ప్రకటన

బొంబాయి, ఏప్రిల్ 5: ఒరిస్సా మాజీ ప్రధాని విశ్వనాథదాసుగారు బొంబాయికి వచ్చి ఇచట గాంధిమహాత్మునితో మాట్లాడిరి. విశ్వనాథదాసుగారు పత్రికా ప్రతినిధులతో మాట్లాడుచు ఇలా చెప్పారు.

కాంగ్రెసు వర్కింగుకమిటీ సభ్యులు విడుదలయితే శీఘ్ర విధిగా ప్రదేశములలో తిరిగి కాంగ్రెసు మంత్రివర్గములను ఏర్పాటుచేయు విషయమై ఆలోచించును. కాంగ్రెసు వర్కింగుకమిటీవారే అన్ని రాష్ట్రాలకు పెద్దకర్రగా కలిగియున్నప్పటికి అన్ని రాష్ట్రాలకు కొంత స్వయంహార స్వాతంత్ర్యం ఇచ్చారు. పరిశీర్ణరాష్ట్రములలోని కాంగ్రెసుపార్టీ ఇప్పుడు అందుబాటులో స్వతంత్రంగా తమరాష్ట్ర కార్యక్రమములనుబట్టి యుక్తమని కోరినట్లుగా వ్యవహరింపగల్గును.

# వేవేలుకు సప్రూ కమిటీ సూచనలు

## బ్రిటనునందలి భారత నాయకుల అసుకూల్యము

లండన్, ఏప్రిల్ 5: బ్రిటను నందలి భారత జాతీయనాయకుడు శ్రీ కృష్ణ మీనన్‌గారు వేలకొలది సప్రూగారి కేబిలు నందలి సూచనలవిషయమై వ్యాఖ్యానము గావించుచు యిట్లనెప్పిరి: కమిటీవారి రాయబారములు సునిశితమైనవి. ఈ రాయబారములు ముందుకు సాగుచున్న సమయమున వివరములనుగూర్చి వ్యాఖ్యాతనుగావింప సంశయించు చున్నాను. ఐనప్పటికీ, సరసులకు వారందరు అని నాతి తీవ్రములనియు, సరసమైనవనియు, ఆచరణ యోగ్యములైనవనియు భావించుచున్నారని తలపడుచున్నాను. రాజీకి అత్యవసరమగు రెండు విషయములు, అనగా రాజకీయ ఖైదీల విడుదల, జాతీయప్రభుత్వము విషయమై ఒడంబడిక దీనిలోకలవు. అభివృద్ధి జరుగవలసిన యెడల ఈ రెండు షరతులను అంగీకరించు టత్యవసరము. వీనిని బ్రిటిష్ ప్రభుత్వము అంగీకరించినయెడల ముందు మెట్టుకు నడ్డ వచ్చును. భారతదేశ సమస్యను పరిష్కరింపవలె నయిను, ఉన్నచోటనే దాని ని వదలివేయరా దనియు బ్రిటిషు ప్రజలందరు యిప్పుడు తలచుచున్నారు."

### రాజకీయ ఖైదీల విడుదల అత్యవసరము

బ్రిటను నందలి భారత కాంగ్రెస్ వారుల కమిటీ అధ్యక్షుడు పి. బి. సీలుగారు యిట్లు చెప్పిరి: రాజకీయ ఖైదీల విడుదల విషయమున సప్రూ కమిటీవారు తెలిపిన ప్రశ్నము విషయము అత్యంత ప్రధానమని నేను భావించుచున్నాను. భారత దేశమునందలి శాసనసభ్యుల విడుదల అత్యవసరము. వారిని విడుదల చేసిన యెడల రాష్ట్రీయ శాసనసభలు అమలు లోనికి వచ్చును. ఇది చాల ముఖ్యమని నా భావము. ఎందువల్లనగా, కేంద్ర ప్రభుత్వము విషయమై పార్టీ నాయకులకు అభిప్రాయభేద మేర్పడిన యెడల, రాష్ట్రీయ శాసనసభలు ఎలక్ట్రిల్ కాలేజిగా కేర్పడి ముఖ్యమైన తీగాదాల నన్నిటిని పరిష్కరింప వచ్చును. రాష్ట్రీయ శాసనసభలను రద్దుచేయుచు గావించిన ప్రొక్లమేషనును ఉపసంహరించుకొన్న యెడల ప్రస్తుత ప్రతిష్టంభనము తొలగునని యిదివరలో బ్రిటిషు పార్లమెంటు సభ్యులతో సంభాషించినప్పుడు నేను తెలిపియుంటిని. సప్రూకమిటీ సూచనలలో నమిడియున్న సిద్ధాంతములు నాకు పరమసమ్మతములు. ఆ సూచనలు, ప్రభుత్వమువారు దాని సారాంశము నంగీకరించిన యెడల, ప్రతిష్టంభనా పరిష్కారమునకు ముఖ్య సాధనముగా వుండును.

సప్రూకమిటీ సూచనల నాధారము చేసికొని భారత సమస్యను పరిష్కరింప పార్లమెంటు సభ్యులు చాలమంది వాంఛించుచున్నారని నా భారత మిత్రులకు తెలుప గోరుచున్నాను. పాకిస్థానును మా సంస్థవారు నిర్ద్వంద్వముగా నిరాకరించియుండిరి.

# ఫ్రెంచి ప్రభుత్వంపై బహ్మాండమైన కుట్ర

## 10 మంది అరెస్టు

పారిస్, ఏప్రిలు 5: ఫ్రెంచి ప్రభుత్వంపై బహ్మాండమైన కుట్ర బయిలుదేరినదనీ, ఆ సందర్భంలో 10 మందిని అరెస్టు చేశారనీ తెలుస్తోంది. అరెస్టయిన మనుష్యులు, పూర్వం జాక్ డోరియట్ అనే వ్యక్తి నాయకత్వాన పనిచేసినవారు.

# జర్మన్లకు గోబెల్స్ హెచ్చరిక

లండను, ఏప్రిల్ 5: "సాధ్యమైనంత వరకూ శత్రువుకు లోబడకండా, మన దేశాన్ని పంచుకొనే విషయంలో వారిలో వారికిగల విభేదాల నమసిపోవడానికి వీలుకలగ చేయకుండా ఉండడమే మన ప్రధాన కర్తవ్యం" అని గోబెల్స్ జర్మన్లను హెచ్చరిస్తూ ఒక వ్యాసం వ్రాశాడు. ఇప్పుడు తమరికి ఎదురొక్కంటున్న చిక్కులు ఎంత కష్టమైనప్పటికీ, శిమనుండి నిబ్బరం నెందిందు టే అప్పుడు ఎదురయే హాటికింత ఘోరమైన చిక్కులు ఇక ఉండవనీ, కనక ఎన్ని కష్టనష్టాలు కలిగినా ఓర్చి చివరివరకు పోరాటం సాగించాలనీ అతడు వ్రాశాడు.

# హిట్లర్ గర్భం పెంచుతున్నాడట!

[యునైటెడ్ ప్రెస్]

లండను, ఏప్రిలు 5: ఇటీవల మూడు వైపుల నుంచి హిట్లరు బయటికి వచ్చి ప్రజలకు కనబడుతుంటేదనీ, పెద్ద గర్భం పెంచుకుంటూ ఉండటమే ఇందుకు కారణమనీ ఆతడి సుఖవర్ణాన్ని జర్మను పత్రికలు పూర్తిగా మార్చివేసినట్లు తెలుస్తున్నదనీ స్విట్జర్లాండు నుంచి వస్తున్న వార్తలు తెలుపుతున్నవి. ప్యాసుపోర్టులు ఇచ్చే ఏ ఆఫీసరు ప్రతా పౌసం చేయగలిగినంతగా హిట్లర్ మారి పోయినట్లు.

# బొరివిల్లి శిక్షణా తరగతి

## గ్రామ సేవకుల కర్మాగారం

### బి. జి. ఖేరుగారి ప్రారంభోపన్యాసం

(మా ప్రత్యేకవిలేఖరి)

బొంబాయి, ఏప్రిలు 5: "గ్రామసీమలందు పరిచయము పరివారిని తయారుచేయు కర్మాగారం (బవరుహౌసు) నేడు తెరవబడింది" అని బి. జి. ఖేరుగారు బొంబాయి మాజీ ప్రధాని నేడుదయం గ్రామప్రచార స్త్రీల శిక్షణ శిబిర ప్రారంభోత్సవం బొరివిల్లిలో జరుపుచు నడివిరి. వివిధరాష్ట్రములలో పని చేయగల కృత్తి శిక్షణాధ్యాపకులను యిచట తయారుచేయుదురు, వారు తమరాష్ట్రములకు పోయి యెక్కువమందిని తయారు చేయుదురు. బొరివిల్లి శిబిరానికి 1080 మంది దరఖాస్తులు పంపిరి. ప్రారంభోత్సవానికి 60 మంది మాత్రం హాజరయిరి తక్కినవారు త్వరలో రాగలరు.

సరోజినీనాయుడుగారు దేశంలో పేదరికం, జబ్బులు లేకుండా చేయుట అవసరమన దెల్పుచు, యిచట శిక్షణకై వచ్చిన వారు గ్రామసీమలకు పోవునపుడు నల్లుల నుండి తోడేళ్లవరకు సకల పీడల నెదుర్కొనుటకు సంసిద్ధం కావాలని హెచ్చరించిరి. కాని మానవసేవ అభిమానంతో చేయునపుడే అద్భుతానందము నిచ్చును. అదియే కస్తూరిబాయి స్మారకచిహ్నము, గాంధిగారి వాంఛ యని చెప్పిరి.

గాంధిగారు పంపిన సందేశములో శిక్షితులు కాలం వృథా చేయక వీలయినన్ని చేతిపనులు నేర్చుకోవాలని కోరిరి. కస్తూరిబానిధి కార్యదర్శి మృగులా దేశాయిగారు, తమ నివేదికలో ప్రజల సహకారం చాల సంతృప్తికరంగా నందని చెప్పిరి.

### వివరాలు

శిబిరమును తెరచుచూ ఖేరుగారు యిలా చెప్పారు: గ్రామవాసులకు కావలసినవి అయిదు ముఖ్యాంశములు కలవు.

(1) అన్నము (2) వస్త్రము (3) ఆవాసము (4) వైద్యసహాయం (5) విద్యా శిక్షణలు. భారతదేశంలో ఉన్న 7 లక్షల గ్రామాలకు యీ సౌకర్యముల న్నియు అత్యంతావశ్యకములై యున్నవి, ఈ విషయములలో మనదేశము పాశ్చాత్యదేశాలకన్నింటికంటె చాలా వెనుకబడియున్నది. గ్రామాలలో నిప్రజారోగ్య విషయమున్నూ" అనటి గృహపరిశ్రమలున్నూ ముఖ్యంగా బాగుపడాలి.

ఈ ప్రారంభోత్సవ సమావేశంలో సరోజినీనాయుడుగారు ఉపన్యసిస్తూ యిలా అన్నారు.

ఈ ఉద్యమం జాతిమతభేదములు లేకుండా ప్రజలందరికీ సేవచేసే నిమిత్తం ఉద్దేశింపబడింది.

### గాంధిమహాత్ముని సందేశం

మహాత్ముడు తన సందేశమును యీ క్రిందిరీతిగా పంపెను. సత్య వర్తనము, నిరాడంబర జీవితము, ఉత్తమాశయము మీ జీవితాదర్శములుగా ఉండాలి. స్త్రీలవల్ల చాలా మహోపకారము దేశానికి లభించ గలదని ఆశించుచున్నాము. మా ఆశలు ఫలించుగాక.

ఈ శిక్షణా శిబిరంలో ప్రస్తుతం 60 మంది శిక్షణ పొందుటకు వచ్చారు. ఇంకా 20 మంది రాగలరు అని శ్రీమతి మృగులా శరభాయి తెలియ చేసింది.

ఇక్కడ శిక్షణా శిబిరంలో పదుగురు కుటీరములు చేయబడెవి. శిక్షణ 4 నెలలు ఉండును. అటుపిమ్మట యీ గ్రామసేవికలు మే నెల మధ్యలో తమ ప్రాంతాలలో ఇటువంటి శిక్షణా శిబిరములనే ఏర్పాటు చేస్తారు. ఈ ప్రారంభోత్సవ సభలకు సీనియరు మారిమె మాంటిసొరాగలరు. మంగళదాసు పక్వాసాగారును, లేడి రామారావుగారును, లీలావతి మున్షీ పతి, అంబలాలు శరభాయి పతి వగైరాలు వచ్చారు.

# కాంగ్రెస్ సంఘాలపై నిషేధం

## తొలగాలని కంభం కాంగ్రెస్ తీర్మానం

గిద్దలూరు, ఏప్రిలు 5: కంభం తాలూకా కాంగ్రెస్ సమితి సభ్యుల సమావేశం నిన్న అనములపాడులో పిడికిల రంగారెడ్డిగారి అధ్యక్షతను జరిగింది. జైపాని సత్యనారాయణగారు అధ్యక్షులుగా, ఈదుల బలరామిరెడ్డిగారు కార్యదర్శిగా శాసనోల్లంఘనోద్యమాన్ని ఎత్తుకొన్నారు అఖిల భారత కాంగ్రెస్ శాసనోల్లంఘన సభ్యులను, తక్కిన రాజకీయ ఖైదీలనూ విడుదల చేయాలనీ, కాంగ్రెస్ సంఘాలపై నిషేధాన్ని తొలగించాలనీ, అధిక అనావృష్టి పీడితులకు మరమ్మత్తు చేయించాలనీ, చిన్నచిన్న ప్రాజెక్టులు నిర్మించుటకు అనావృష్టి పోయి తగినంగా నిర్మించాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఎమెర్జెన్సీ గ్రామపరిశ్రమల ఉపసంఘం మొదటి సమావేశం రు 11 వ నిమిషాలకు లంలో జరుగుతుందని ప్రముఖ పెద్దలు సుబ్బారావుగారు వ్రాస్తున్నారు.

# ఉ. విశాఖ వైద్యసహాయం

కంచిలి, నౌపడాలందు ఆస్పత్రులు

విశాఖపట్నం, ఏప్రిలు 6: ఆంధ్ర రాష్ట్ర ఇండియను మెడికలు అసోసియేషను వారు ఏర్పరచిన ఉ. విశాఖ వైద్యసహాయ ఉపసంఘం డా॥ అలసూరిగారి గారు లేనందున డా॥ పాలకోడేటి సుబ్రహ్మణ్యార్తిగారి అధ్యక్షతన సమావేశమయ్యెను. నౌపడాలోను, కంచిలిలోను రెండు ఆస్పత్రులు స్థాపించుటకు తీర్మానించబడెను. రూ 5000 ఖర్చు, యిరువురు వైద్యులు సిబ్బంది నియామకం ఆమోదించబడెను. మూడో ఆస్పత్రికూడ డబ్బు వసూలయితే, సిబ్బంది జతకడితే, స్థాపింపబడును.

కొల్లూరి సూర్యనారాయణస్వామిగారి మరణమునకు విచారం తెల్పుచు, వాలంటీరుగా చందాలిచ్చినవారికి కృతజ్ఞత తెల్పుటకు తీర్మానించబడెను.

విశాఖజిల్లా ప్రజాసహాయ సంఘం నిన్న డా॥ సుబ్రహ్మణ్యార్తిగారి అధ్యక్షతన జరిగినపుడు నౌపడాలో ఉచితభోజనశాల స్థాపించుటకు తీర్మానించబడెను. దేవుడు సత్తి రామస్వామిగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. డా॥ సుబ్రహ్మణ్యార్తిగారు ఉత్తరవిశాఖ కరువు పరిస్థితులగూర్చి విపులంగా ఉపన్యసించిరి.

### నిర్మాణ శిక్షా శిబిరం

తెనాలి, ఏప్రిల్ 5: ఈ 26 నుంచి తెనాలి తాలూకా చిలువూరులో గుంటూరుజిల్లా కాంగ్రెసు ఎసెంబ్లీ వర్కర్ల నిర్మాణ కార్యక్రమ శిక్షణా శిబిరం ఏర్పాటు చేయడానికి యడ్ల సాంబయ్యగారు అధ్యక్షులుగా ఆహ్వాన సంఘాన్ని ఎన్నుకొన్నారనీ పై శిబిరంలో ఒక్క నెలరోజులు వంద మంది విద్యార్థులకు శిక్షణ ఇవ్వబడుతుందనీ గుంటూరు జిల్లా కాంగ్రెసు అసెంబ్లీ అధ్యక్షులు నన్నపనేని వెంకటరావుగారు వ్రాస్తున్నారు.

# బర్తరఫ్

తాడేపల్లిగూడెం, ఏప్రిల్ 5: పోలీసు సబిన స్పెక్టరు కే. విశ్వనాథంగారి పైన స్థానిక మోటారు బస్సు యజమానులు, మిల్లు యజమానులూ లంచం ఇచ్చివచ్చుకొన్నారనే అర్జీలను విచారించి అధికారులు ఆయన్ను సర్వీసు లోంచి తొలగించారు.

# బెజవాడ హెడ్మాస్టరు బర్తరఫు

## కమిటీ సమావేశం

బెజవాడ, ఏప్రిల్ 4: బెజవాడ యస్. కె. పి. వి. వి. హిందూ హైస్కూలు హెడ్‌మాస్టరుగారి బర్తరఫు విషయమై విచారించటానికి కమిటీవారు సమావేశమైనారు. విద్యాశాఖాధికారుల దర్శనం చుట్టుపక్కలు వచ్చేవరకూ కమిటీవారి నిర్ణయాన్ని ఆపి వుంచారు.

### పాత కాలపు రాతి విగ్రహం

తూర్పు గోదావరిజిల్లా ద్రాక్షారామములో ఏప్రిలు 20 మొదలు 60 వరకు శ్రీ రామయాగం చేయదలచి హోమగుండం కట్టడానికి భీమేశ్వరస్వామివారి ఆలయంలో తవ్వుచుండగా పురాతన రాతి విగ్రహం దొరికింది. ప్రజలిది చూడడానికి విరగబడి వస్తున్నారు.

# పట్టణ వార్తలు

### కర్రలరేషను తగ్గించుట

ఏప్రిలు రెండోవారం నుండి కర్రల రేషనుకార్డు గలవారికి, ప్రతి నెల రెండో వారంలోను, 4 వ వారమునందు, కార్డులో పేర్కొనబడిన దానిలో సగమే ఒసంగబడునని అధికారులు ప్రకటించిరి.

### ఎ. ఆర్. పి. మెట్టరులు తీసివేయుట

మదరాసు నగరంలో దారులకు నిరోధంగా ఉన్న 27 ఎ. ఆర్. పి. మెట్టరు గూడులను తీసివేయుటకు ప్రభుత్వంవారు నిశ్చయించిరి.

### కర్పూరం కేసు శిక్ష

పూలుచందు, సేనుమల్ అను గోనిందప్ప నాయకునివిధి వర్తకులు ఎత్తమేమూసంలో కర్పూరం చాల ఎక్కువధరకు అమ్మినందుకు వెలి రూ 2000, ఏకరాజు అను వర్తకునకు రూ 1200 జరిమానా విధించబడెను.

### సారాయి రేషనింగు

స్మగ్లర్ ఎస్కీ, తదితర విదేశీ సారాయిలు తెప్పించి విక్రయించు వర్తకులు, తాము ఎవరికి ఎపుడు ఎంతెంత విక్రయించినది లెక్కలు సరిగా వ్రాసియుంచాలని సివిలు సప్లయిశాఖ డిప్టీ కంట్రోలరు జనరలుగారు ఉత్తరువు చేసిరి. ఈ సరసరేషనింగు బాగున అములు జరుపుటకు యిది అవసర మనిరి.

ప్రెసిడెన్సీ కాలేజి ప్రాంత విద్యార్థులు టి. వి. రామమూర్తి, వారి భార్య నల్లముత్తుగార్లు యిచ్చిన సర్ పి. యస్. శివస్వామయ్యగారి పటమును డా॥ కె. అలగప్పచెట్టిగారు 5 వ తేదీన కాలేజీలో బహూర్గత మొనర్చిరి.

చదవండి
ఐ.ఎఫ్.ఐ. (Information Films of India) 1945 వార్షిక సంచిక
సచిత్రమయిన భారతదేశపు చిన్నఫిలిముల పుస్తకము.
రైల్వే బుక్‌స్టాల్స్ లన్నిటిలోను దొరకును.
ఖరీదు రు. 1/-

నేషనల్ ఇండియన్
లైఫ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్.,
హెడ్ ఆఫీసు:—మర్కంటైల్ బిల్డింగ్సు, నెం. 9 లాల్ బజారు, కలకత్తా.
బ్రాంచి ఆఫీసు: 334 తంబుచెట్టివీధి, పో. బా. 150 మదరాసు.
బ్రాంచి ఆఫీసు:—విజయవాడ, బెజవాడ. బ్రాంచి ఆఫీసు:—1101, సుల్తాన్‌బజార్, హైదరాబాద్ (దక్కన్.

సుధావల్లి కషాయ
ఇది సమస్తమైన సుఖసంబంధ వ్యాధులు, కీళ్లవాతం, చర్మవ్యాధులు మొదలైనవాటికి అమోఘమైన ఆయుర్వేదటానిక్. అది రక్తమును శుద్ధిపరచి, బలహీనమును పోగొట్టును.
భారత్ ఆయుర్వేదిక్ వర్క్సు
ఆయుర్వేదౌషధములకు నిలయము.
ఆయుర్వేదిక్ క్లినికల్ రీసర్చి లేబరేటరీ. 41, హారిసన్ రోడ్డు, కలకత్తా.
హెడ్డాఫీసు:— 52, చౌపతి రోడ్డు, బెలెగాట్, కలకత్తా.

లక్సిల్
చాకొలెట్ బిళ్లలవలె
మంచి సుచికరమైన
విరేచనకారి బిళ్లలు.
సర్వసామాన్యముగా
అందరు వాడవచ్చును.
BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY
ఏజంట్లు:-ఎన్. దేశాయి గొండర్ అండ్ కో, 41, బందరువీధి, మదరాసు.

నామ్యమే యెల్లప్పుడును ప్రధానమైనది


టోష్ టీ
ఏజంట్లు:—దాల్మియా ట్రేడింగ్ యేజన్సీ,
28, సైనియప్పనాయక్ వీధి, మద్రాసు.


చక్రము
మానవజాతులకు విశ్వాసకరమైన సేవకులలో నొకటి.

MICHELIN
TYRES
వాటిని సక్రమంగా ఉపయోగించు కొనుటవల్ల,
యుద్ధకృషికి తోడ్పడినవారయ్యెదరు
MICHELIN TYRE (INDIA) LTD.
Distributors for South India :—
Messrs. PARRY & Co, Ltd. MADRAS.

## నోటీసు

ఏలూరు జిల్లా కోర్టులో
O S 14/36

వాది —జిల్లు మాణిక్యాలరావుగారు.
ప్రతివాదులు —త్రిరాజా రామదేవర నాగన్నాయుడు బుద్ధరు జమీందారు గారు etc

ఈ నెంబరు డిక్రీ మొత్తం ఖర్చులు

దక్షిణలాన్డ్ యాక్టు క్రింద క్రింద వివరించిన సెక్యూరిటీ దాఖలా గ్రామం 16 4-45 తేదీన ఎదర కోర్టువారి ఎదుట పగలు గ॥ 10 లు లగాయతు వేలం జరుగు గనుక యిందుమూలముగా తెలియ జేయుడమైనది

ఏలూరు, 4-4-1945 } శ్రీతంరాజు కేశవరావు, వకీలు

సెక్యూరిటీలు Item No 6

క్రిష్ణా డి॥ బందరు తాలూకా పెదన పలు డి॥ లో చేరిన రెం 98 రు గ కలిగిన గ్రామమునకు నాన్దలు

పూర్వ —పల్లకొండ, ఆకులపున్నాడు.
దక్షిణం —వారికేగుల పాలెం.
పడమర —సుకొట్టు, మంచిపల్లి.
ఉత్తరం —పడమున్నాడు, కళ్ళసుర్వ, అంతర్గల్లి ఈ హద్దులమధ్యనున్న యాస్తి గ్రామమున్నూ యిందులోని పోరంబోకులు, నివేశనములు, గాలి, కూప, తటాక ఆరామ నిధి నిక్షేపములు సహితం, ప్రతివారికి గల యావద్విధ్యుక్త హక్కులు, షమారు కిమ్మతు రు 3500/- నుకిక్కట్టు య 2118-18 ట్లు

E C దా॥ నెం 72 రు Vol 2518 ది 2 8-1940 తేదీ కృ॥ డి॥ దానాత ఖాసు లోబడి వేలు వేసి యిచ్చినందున, తనఖాకు లోబడు నవసరంలేదు షమారు రు 1776 6 8 రెనెన్యూ రాగలదు.

Peshkush including cesses
Rs 293—0—0.


LEPROSY & LEUCODERMA.
Acute or chronic partial or all over the body how long and what causes cured radically and permanently in four weeks by our safe cure world wide reputed and tested Herbal home treatment Guaranteed cent per cent success Particulars on request, KAMALA WORKS(A P) Panchpota, Bengal

గనోక్వెల్
అన్ని నెగలను అద్భుతముగ లగ్గించును. ఇతరౌషధములరంపె మందిది అన్నిచోట్ల దొరకును
ఈశ్వర ఫార్మసీ, సబ్ ఆఫీసు, రాజమండ్రి.

సి బాల్
(Registered)
కురుపులు దద్దుర్లు గజ్జి మొటిమలు వగయిరాలకు శ్రేష్ఠమైన మందు
బుడ్డీ ఖరీదు 6 ఆణాలు జాబులు యింగ్లీషులో వ్రాయుడు లభ్యమగునదని:
The South Indian Mfg, Co., MADURA
మద్రాసు ఎజంటు అడ్రసు యేజంటు రాజన్ డ్రగ్ స్టోర్సు, 155 సైనికుప్పవాకిలి మద్రాసు.

స్టీమర్ మార్కు
తేయాకు కాఫీ
రుచియందును వాసనయందును శ్రేష్ఠమయినవి.
అన్నిచోట్ల దొరకును.
INDIAN TEA & COFFEE CO.
52 BUNDER STREET, MADRAS G. P. S.

ఇండియన్ గ్లోబ్
ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్
(హెడ్డాఫీసు బొంబాయి)
జీవితము - అగ్ని - నౌక - మోటార్ - ప్రమాదముల
భీమ్యాపారము నిర్వహింపబడును.
ప్రిన్సిపల్ ఏజన్సీకు దరఖాస్తులు కావలెను నిజముగా సరుగ్రతతో పనిచేయుగాకి గుంటి లాభకరమయిన మరతులు
గ్రాంటి ఆఫీసు
310/11-లింగిచెట్టి వీధి, మదరాసు.
గ్రాంటి కార్యదర్శి
త్రి రం దాస్ శి వా జి.

SHAVERSET
Unique Shaving Brush
SOLE DISTRIBUTORS
YOUNG STORES
149 2 BOW BAZAR STREET CALCUTTA

ఆనందసుధ
కందపుష్టిని కలిగించును
సమస్తవ్యాధులను వారించును
రి.జి. 11 రు. 3-0-0.
N.B: మూడధియంకను 250 రకముల మందులు దొరకును
డాక్టర్ శివాదకృష్ణమూర్తిశాస్త్రిగారు
రాజమండ్రి (M.S.M.RY.)


## లక్ష్మీకాంతంహత్యకేసు

### సెషన్సువిచారణ

డాక్టర్ల పరీక్ష

నెల్లూరు, ఏప్రిల్ 7: న్యా॥ సర్ మాక్సెల్ గారు నిన్న మధ్యాహ్నం లక్ష్మీకాంతం కేసు విచారణను తీసుకున్నప్పుడు శవపరీక్ష జరిపిన డా॥ శ్రీనివాసులు నాయుడుగారిని మళ్లీ పిలిపించారు: ఆయన ప్రశ్నలకు ఊపిరిగా సమాధానం చెప్పాడు: డా॥ బాలకృష్ణన్ శస్త్రచికిత్సే మూత్రపిండాన్ని రెండుగా కోసిందని నేను చెప్పియుండలేదు. వారిపోర్టు గూడా అలా చెప్పడంలేదు. నేను ఎంతో వివరంగా చెప్పగలనో అంతే వివరంగా నుచెప్పాను. 2 గాయాలు కనిపించాయి. రెండూ మూత్రపిండంలో ఒకచోట కలిగాయి. ఏ గాయంవల్ల మూత్రపిండం కోయ్యబడిందీ అంటే కత్తిపోటు వల్ల అయిందే అయి యుండాలి. కోతవల్ల వచ్చే నెత్తురు ప్రవాహంపై రోగి స్థితిమారుతూ ఉంటుంది.

డా॥ మంగేశరావు సాక్ష్యం

తర్వాత ప్రాసెక్యూషను తరఫు డా॥ మంగేశరావుగారిల్లా సాక్ష్యం చెప్పారు: గత నవంబరు 8 తేదీ వార్తలు చూసుకుంటూ వెదుకుతూంటే డా॥ బాలకృష్ణన్ లక్ష్మీకాంతాన్ని ఔడ్ మీద చూపించాడు. అతనప్పుడు చాలా గాయాలతో ఉన్నాడనీ, సెకండరీ షాక్ తగిలి ఉన్నాడనీ, తెలుసుకొని థియేటరుకు పంపమన్నాను. ఆస్థితిలో ఉన్నప్పుడు ప్రశ్నలకు తిన్నగా సమాధానం చెప్పలేదు. అందుకో సమే మరణవాఙ్మూలం వ్రాసుకోవటానికి మేజిస్ట్రేటును పిలిపించమనలేదు. కొతసేపటికి థియేటరుకు పోయి చూస్తే రోగినింకా తీసుకురాలేదు. మళ్లీ 1-15, 1-30 గం. వెళ్లి చూశా. వారు సబ్ ఇన్‌స్పెక్టరు ఒక విరిగిన కత్తిని చూపించగా ఆమెన పొట్టలో ఉన్నదే మో ఎక్కువే తియ్యమన్నా. నేను వెళ్లి చూసే సరికి ఫలానా ఫలానా గాయమని డా॥ బాలకృష్ణన్ చెప్పాడు. మూత్రంలో నెత్తురు కనిపించింది. రక్తపుపోటు పొనుపడితేనే గాని ఏమీ చెయ్యరాదని చెప్పా. మధ్యాహ్నం మళ్లీ అడిగితే రక్తపుపోటు 60 ఉందని తెలిసింది. రక్తం ఎక్కించినా సమగ్రంగా అతని గాయాలు పరిశీలించటానికి లేదు. డా॥ బాలకృష్ణన్ బాగా తర్ఫీదు పొందినవాడే అతన్ని నమ్మి రోగి నతనికి వప్పగించా, అతని శస్త్రంవల్ల లక్ష్మీకాంతం చచ్చిపోయాడని నేను అనుకోను. అతను సమగ్రంగా గాయాలు పరిశీలించాడని నేను అనుకోను. అతని శస్త్రం మూత్రపిండాని కోసిందని నమ్మను.

మున్సీ గారి క్రాసుపరీక్షలో సాక్షి ఇల్లా చెప్పాడు. నేను గాయాన్ని చూడలేదు. పోస్టుమార్టం రిపోర్టులో మూత్రపిండం రెండుగా ఒక గాయంచేసిందంటే శస్త్ర గాయం అల్లాచేసి ఉండదు. పోస్టుమార్టం రిపోర్టు అల్లాఉంటే నేను అంగీకరించను.

కోర్టువారు:-డా॥ శ్రీనివాసులు నాయుడు సాక్ష్యంలో అల్లా చెప్పాడా?

మున్సీ:-పోస్టుమార్టం సర్టిఫికెటులో ఉన్నది. నేను చెబుతున్నాను.

తర్వాత మున్సీ గారి ప్రశ్నలకు డా॥ మంగేశరావు ఇల్లా చెప్పాడు:-

పొడిచిన గాయాన్ని శోధించి కట్టుగట్టాక నాకు చూపించారు. నేను మొదటి గాయాన్ని గాని తర్వాత గాయాన్ని గాని ఏవేళచూడలేదు. మనిషి ఒక ప్రత్యేక స్థితిలోఉంటే కత్తిదెబ్బ తగిలితే మూత్రపిండానికి తగలవచ్చు. కత్తి మొనకోసం గాయాన్ని వెదకమని డా॥ బాలకృష్ణన్‌తో నేను చెప్పలేదు. కర్నూలులో అల్లాంటి దేమీ ఉన్నట్లులేదు. ఎవడైనా 'పాకు' కలిగి ఉన్నప్పుడు జీరాన్ని అవస్థపెడితే అతనిస్థితి అధ్వాన్నమే నన్నమాట వాస్తవం.

పడివేలు న్యాయవాది రంగస్వామిగారి క్రాసుపరీక్షకు సాక్షి ఇల్లా చెప్పాడు:- ఏ కేసులోనూ పోలీసు దర్యాప్తుతో మేము జోక్యం పుచ్చుకోరాదు. ఎవరైనా దెబ్బ తిన్నవాడు ఫలానవాడు పొడిచాడని స్వయంగా చెబుతే మేము వ్రాసుకుంటాం లేకపోతే అడిగేదిలేదు. నేను థియేటరు దగ్గర ఉన్నప్పు ఏ పేరు రిపోర్టరైనా ఉన్నాడేమో నాకు తెలియదు. స్పెషల్ హార్డు ప్రస్తావన వచ్చిందికాని ఆ పని నాదిగాదని ఆర్. ఎం. ఒతో మాట్లాడవలెననీ ఎవరో అడిగితే చెప్పాను. రోగి ప్రభుత్వోద్యోగి అవునా అనిగాని కాకపోతే పదిరోజుల కయ్యేఖర్చు ముందు ఇచ్చుకోమనిగాని నేను చెప్పలేదు. రోగులచికిత్స చెయ్యటమే మా పని.

రాజాబాదర్, ఆర్మగంల న్యాయవాది సౌందరరాజన్ ప్రశ్నలకు సమాధానంగా అడ్మిషను రిజిష్టరుతో తనకు సంబంధం లేదన్నాడు. రిజిష్టరుచూసి ఆనాడు మూడు పొడిచిన కేసులూ పొడిచిన వాళ్ల పేర్లు ఉన్నవనీ లక్ష్మీకాంతాన్ని పొడిచిన వారిపేరు లేదనీ చెప్పాడు. లక్ష్మీకాంతం తన్ను పొడిచినవాడిపేరు ఆసుపత్రిలో చెప్పియుండడని కోర్టువారన్నారు. ఎవరిపేరూ చెప్పలేదన్న దే తమవాదమని డిఫెన్సు న్యాయవాది చెప్పాడు.

## చిమూరు ఖైదీలకేసు

### వాయిదా

ప్రతివాదుల పక్ష న్యాయవాది దరఖాస్తు

నాగపూరు, ఏప్రిలు 5: చిమూరు, అష్టికేసు ఖైదీలపక్షమున ప్రతివాదుల తరఫు న్యాయవాది పెట్టిన హెబియస్ కార్పస్ దరఖాస్తు విచారణ నేడు న్యా॥ నియోగీ, న్యా॥ హెమియాన్ గారల యెదుట విచారణకు వచ్చినప్పుడు కోర్టు కిటకిటలాడుచుండెను. కేసు విచారణ వాయిదా వేయవలసినదని ప్రతివాదుల తరఫు సీనియర్ న్యాయవాది డా॥ టి. జే. కేదార్ గారు దరఖాస్తుపెట్టిరి. దరఖాస్తులో ఈ క్రిందివిషయములు కలవు: విచారణ తారీఖు నిర్ణయము, క్రొత్తబెంచి నిర్మాణము దరఖాస్తుదార్లకు ఆశ్చర్యము కలుగజేసినవి. హెబియస్ కార్పస్ దరఖాస్తును విచారించు న్యాయమూర్తులలో ఒక్కడుగానుండ న్యా॥ పురాణిక్ గారు అయిష్టము వెల్లడించిరని అడ్వొకేటు జనరలు చెప్పినది పరిశీలించు. నేడు దరఖాస్తు విచారణ ప్రతివాదుల తరఫు న్యాయవాదులకు అనుకూలంకాదు. వివిధ కోర్టులలో శిక్షపడిన మీదట జారీచేసిన వారంటు ప్రతులను ప్రాసిక్యూషనువారు కోర్టులో దాఖలుచేయుటవసరము. అదిగాక కేసులో నిర్ణయంగావించు విషయమై త్వరపడవలసిన అవసరములేదు ఈ కోర్టువారండి ప్రీకీకాన్సిలుకు అపీలుచేయు అధికారము ప్రతివాదులకు కలదు."

కొద్దికాలము హింసకరంగు జరిగిన తరవాత ఖైదీలిప్పుడు నిర్బంధింపబడియున్న నాగపూరు, యవ్‌పూరు, అకోలా చెరసాలల వారంట్లనన్నిటిని అడ్వొకేట్ జనరలు దాఖలు చేయవలసినదిగా న్యాయమూర్తులు ఉత్తరవు గావించిరి. ప్రతివాదపక్ష న్యాయవాదుల దరఖాస్తువంపలి అన్ని విషయములకు అడ్వొకేటు జనరలు సమాధాన మొసంగవలెనని గూడ న్యాయమూర్తులు ఉత్తరవు చేసి, కేసు విచారణ ఏప్రిల్ 10 తేదీకి వాయిదా వేసిరి.

(అ. ప్రె)

## హిందూస్తాన్ మజ్దూర్ సేవకసంఘం

### గుజరాత్ విద్యాపీఠములో శిక్షణాలయం

బొంబాయి, ఏప్రిల్ 5: హిందూస్తాన్ మజ్దూర్ సేవక సంఘముయొక్క సభానియమనిబంధనలన్నియు సదరు సంఘము యొక్క కేంద్రమండలిచే నేడు బొంబాయిలో మహాత్ముడు మకాముచేసిన బిర్లా భవనంలో తయారుచేయబడెను. యీ సమావేశం చివరిఘట్టంలో మహాత్ముడు కూడా హాజరయ్యెను. ఆహమదాబాదులోని గుజరాతు విద్యాపీఠమునందు ఒక పరిశోధన శిక్షణాలయమును ఏర్పాటుచేసి కార్మిక వ్యవహారం రంగములో పని చేయుటకు తగిన ప్రచారకులను తయారు చేయ సంకల్పించిరి. ఇటువంటి శిక్షణాలయములే యికర రాష్ట్రములలోకూడా ఏర్పాటుచేస్తారు. ప్రస్తుతం ఆహమ్మదాబాదులో 40మంది ప్రచారకులు చేరారు. కలకత్తాలో 50 మందితోను బొంబాయిలో 30 మందితోను ఏర్పాటు కాగలవు.

ప్రస్తుతం వర్కింగుకమిటీలో (1) గంగాధరరావు దేశపాండేగారు (2) బి.జి. ఖేరుగారు (3) యస్. కే. పటిలుగారు (4) చాంద్‌భాయి దేశాయిగారు (5) సుబారిలాలు నందాగారు (6) డా॥ మైత్రేయి బోసుగారు (7) లక్ష్మీబాయిగారు (8) యం ఆర్. మసాన్జీగారు (9) అంబేద్కరుగారు డా॥ ప్రఫుల్లఘోషుగారు అస్వస్థతవల్ల రాలేకపోయిరి.

రంగాగారి అభిప్రాయములు

ఢిల్లీ, ఏప్రిలు 5: హిందూస్తాన్ మజ్దూర్ సేవకసంఘ నిర్మాణమునుగూర్చి ప్రొఫెసరు రంగాగారు ఢిల్లీనుంచి తమ అభిప్రాయము లిట్లు ప్రకటించిరి:

ఇటువంటి అఖిలభారతసభ చాలా కాలంనుంచి అత్యవసరమని భావింపబడుచుండెను. ఫ్యాక్టరీలలో పనిచేసే కార్మికులందరికి సేవచేయగల సంఘముకావాలి. కాబట్టి యావద్భారత దేశంలోని కార్మిక సంఘసేవకు లందరును సంఘంగారితోకలిసి ఏకీభవించి పనిచేయవలెనని కోరుచున్నాను.

డా॥ జోసఫ్ సాక్ష్యం

తర్వాత లక్ష్మీకాంతాన్ని ఆస్పత్రిలో చేర్చుకున్న డాక్టరు జోసఫ్ ప్రాసిక్యూషను తరఫున సాక్ష్యం ఇస్తూ తను అడిగిన ప్రశ్నలన్నిటికీ లక్ష్మీకాంతం సమాధానం చెప్పాడనీ, పొడిచిన వాడి పేరు చెప్పమని స్పష్టంగా అడగ్గా తనకు తెలియదని చెప్పాడన్నాడు. అక్టోబరు 19 వ తే అనివగరో సారి లక్ష్మీకాంతాన్ని తను చూచాననీ, ఆసందర్భంలో తనను తిడుతూ లక్ష్మీకాంతం పత్రికలో వ్రాశాడో లేదో తనకు తెలియదనీ సాక్షి చెప్పాడు.

శనివారం విచారణజరపటానికి జ్యూరీవారు అంగీకరించనందున సోమవారానికి కేసును వాయిదా వేశారు.

## విల్లుతగాదా

హైకోర్టువారి తీర్పు

చెన్నపురి, ఏప్రిల్ 5: ఒక విల్లు తగాదా బాబాలో న్యా॥ కున్హి రామన్ గారు నిన్న తీర్పు చెప్పారు.

శ్రీ రాణి మల్లాజు వెంకయమ్మారావు బహదూర్ గారు రేమాడి, గుడ్లిగూడెం ఎస్టేట్లు జమీందారిణి ఆమెవిల్లు వ్రాయకుండా చనిపోయింది. ఆమెకు ఒక కొడుకూ, ఇద్దరు కూతుళ్లూ ఉన్నారు. మొదటి కూతురు శ్రీ రాణి రాజ్యలక్ష్మి మురళీకృష్ణరావు, రెండవ ఆమె శ్రీ పాలవంచరాణి. కొడుక్కి ఒక మైనరు కొడుకు ఉన్నాడు. మైనరు కొడుకుతరఫు అతనితల్లి ఉయ్యూరు రాజాగారి కుమార్తె తన అత్తగారు చనిపోయేముందు ఒకవిల్లువ్రాసిందనీ దానినిమిత్తం కోర్టువారొక కమిషనరును నియమించి విల్లును బయటకు రప్పించవలసిందనీ మదరాసు హైకోర్టు ఒరిజినల్ సైడున ఒక దావా దాఖలు చేసింది. ప్రతివాదులైన రాణిగారి కుమార్తెలు అటువంటివిల్లు దేన్నీ గాని తమతల్లి వ్రాసియుండలేదని చెప్పుకున్నారు. దానిపై కమిషనరును నియమించగా ఒక విల్లు దొరికింది. భారతప్రభుత్వ పరిశీలకుడు వచ్చి రాణీగారి సంతకం సృష్టింపబడినదన్నాడు. ఆమె విల్లువ్రాయనంగున శ్రీధనం తమకే రావాలని కూతుళ్లువాదించారు.

న్యా॥ కున్హిరామన్ గారు తీర్పు చెప్పుతూ విల్లు ఫోర్జరీ అనీ విల్లువాదసంతకంపెట్టిన సాక్షుల్లో ఒకరు ఆనాడు మద్రాసులోనే లేరనీ, నిర్ణయించి వాదుల వాదుల కొట్టివేశారు.

వాదం తరఫున శ్రీ వి. గోవిందరాజాచారి, రాజాఅయ్యర్, దువ్వూరి నర్సరాజు, శ్యామారావుగారలు, ప్రతివాదుల తరఫున శ్రీ పి. వి. రాజమన్నార్ శ్రీ వి. రాధాకృష్ణయ్య, శ్రీ దుర్గాబాయి, శ్రీ నేతి సుబ్రహ్మణ్యం మున్నగువారు వాదించారు.

చిత్తూరునుండి బెల్లం ఎగుమతి

యస్. వి. జాయిడుగారు, అ. భా. కిసాను కాంగ్రెసు కార్యదర్శి సివిలు సప్లయిస్ డిప్టీ కమిషనరు పి. వి. సుబ్బరావుగారిని చూచి, చిత్తూరుజిల్లా నుండి బెల్లం ఎగుమతికి సౌకర్యం లేక, వర్తకులును చెరకుతోటల వారును చాల నష్టపడుచున్నారు. గనుక, ధాన్యం కొన్నట్లే ప్రభుత్వంవారు బెల్లం కూడా కొని, ఎగుమతి చెయించవలని విన్నవించిరి.

## గాంధీ బోధామృతం

శ్రీ మున్షీ ప్రసంగం

చెన్నపురి, ఏప్రిల్ 7: "గాంధీ సాహిత్యం రెండు విధాల-స్వయంగా అతను వ్రాసింది-ఆయన్ను గురించి ఇతరులు వ్రాసింది" అయన ఉత్తమ సాహిత్యశిల్పి అని శ్రీ కె. ఎం. మున్షీ గారు నిన్న సాయంత్రం త్యాగరాయనగరం హిందీ ప్రచార సభలో గాంధీ సాహిత్య ప్రదర్శనోత్సవాన్ని ఉపక్రమిస్తూ చెప్పారు.

సభాధ్యక్షులు డా॥ సుబ్బరాయన్ గారు గాంధీజీ రచనల్లో శాంతి సందేశం ప్రసరిస్తున్నదని చెప్పారు.

శ్రీ మున్షీ గారిల్లా ఉపన్యసించారు:- గాంధీ సాహిత్యంలో జీవితానికి సంబంధించిన సర్వ విషయాలూ విశేషబుద్ధితో రచించారు. ఆయన గొప్ప సాహిత్యశిల్పి. జైలునుంచి ఆయన పిల్లలకు వ్రాసిన ఉత్తరాలు చూస్తే పిల్లల మనస్సుల ఎంత చక్కగా గ్రహించారో బోధపడుతుంది. లార్డు బర్కెన్ హెడ్ లిన్లిత్గోలను హుంకరిస్తూ వ్రాసిన ఉత్తరాల్లో ఆయన గొప్ప రచనాశక్తి వ్యక్తమౌతుంది. ప్రపంచంలోని ఉత్తమరచనల్లో గాంధీ సాహిత్యం గణ్యతి కెక్కుతుంది. అంతే కాదు ఆయన వ్రాసినంతా ఒక సందేశయుతమైంది. మాటల్లో సత్యం మ్రోగుతూ ఉంటుంది. ఆయన హస్తంలో భావభావానికే గాక ఆత్మకు గూడా సాధనమైంది. అందుచేతనే ఆయన పుస్తకాలు లక్షోపలక్షలమంది చదువుతారు. ఆయన ఆత్మకథ ఆంగ్ల సారస్వత రమణీయ గ్రంథాల్లోకి వస్తుంది, యూసోగేథల గ్రంథాలతర్వాత ఈయనదే ఉత్తమ జీవనకథ. గాంధీ సాహిత్యం అహింసా బోధకం. ఆయనశిష్యుడి భర్తోవ దేశ కారకమైంది. ఆయన సత్యాగ్రహాన్ని ఒక మహాస్త్రంగా మార్చివేశాడు.

మహాత్ముని రచనల కన్న గొప్పది మహాత్ముని జీవితం. 1920 నుంచి అతిని పట్టుకుబడిని భగ్నం చెయ్యాలని ప్రయత్నించి బ్రిటిషు ప్రభుత్వం విఫలమైంది. గాంధీజీని ఎవ్వరూ ఏమనలేరు. భగవంతుడి చేతుల్లో నిమిత్త మాత్రుడనని మాత్రమే గాంధీజీ భావిస్తున్నాడు. ఆయన భగవంతునికి సర్వార్పణం అవటంవల్లనే జగత్ప్రసిద్ధుడయ్యాడు. ప్రపంచ మహాపురుషులలో ఒకరై ప్రపక్తలతో సేసాటి అయ్యారు.

స్వామి నిర్మలానందుని ధన్యవాదాలతో సభ ముగిసింది.

## పండిత పంతు ఆరోగ్యము

డాక్టర్ల ప్రకటన

ఢిల్లీ, ఏప్రిల్ 7: పండిత గోవిందవల్లభపంతుగారిని పరీక్షించిన డా॥ బి. సి. రాయ్ మున్నగు వల్లురు వైద్యులు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు: పండిత పంతుగారి వరిబీజయునకు ఆపరేషను అవసరమైనప్పటికి, ప్రస్తుత స్థితిలో ఆపరేషను చేసిన యెడల తిరిగి అవ రావచ్చును కనుక కొన్నాళ్ళు చికిత్స పొంది, ఆరోగ్యం అభివృద్ధి చేసికొన వలసినదియు, అప్పుడు ఆపరేషను జయప్రదమగుననియు మేము ఆయనకు సలహా నిచ్చితిమి. పూర్వపు ఆరోగ్యం పొందుటకుగాను పర్వతారోగ్యాశ్రమములకు వెళ్ళవలసినదియు, ఆపరేషను జయప్రదముగా జరుగువరకు శారీరకంగాను మానసికంగాను శ్రమ కలిగించు పనులు చేయవద్దని గూడ మేము సలహా నిచ్చితిమి.

(అ. ప్రె.)

## మదరాసు రేడియో

ఏప్రిల్ 9 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 9-30; మ॥ 1-0 సరోజ (వీణ, గాత్రం) మ॥ 2-10; సా॥ 5-30 వి. కారద. మ॥ 2-30; సా॥7-15 కే. యస్. కృష్ణన్. మ॥ 3-0 సీతా, వేద. సా॥ 4-30 వి. కామాక్షి. రా॥ 8-0 తిరుచినాపల్లి లోవలె. ఏ. జి. సుబ్రహ్మణ్యం.రా॥ 10-0 ఏ. ఐ. ఆర్. వాద్యగోష్ఠి.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులోవార్తలు. సా॥ 7-0 నేటి విశేషము - (తెలుగుప్రసంగం) సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

## తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0 వి. యస్. గోవిందస్వామి (నాగస్వరం) సా॥ 6-0 టి. యస్. భవతి. రా॥ 8-0 ఏ. జి. సుబ్రహ్మణ్యం. రా॥ 10-5 రికార్డులు.

## రైళ్ల రాకపోకలు

సెంట్రల్ యం.యస్.యం. రైల్వే 1945 సం॥ ఏప్రిల్ నెల 1-వ తేదీ

| బండ్లపేరు | బయలుదేరు వేళ | వచ్చు వేళ |
|---|---|---|
| కలకత్తా మెయిలు | సా. 6 20 | ఉ. 8 55 |
| గ్రాండుట్రంకుఎక్స్‌ప్రె | ఉ 8 20 | రా 6 30 |
| వాల్తేరు ప్యాసింజరు | ఉ. 9 10 | ఉ. 11 25 |
| ,, ప్యాసింజరు | సా. 6 50 | రా. 6 15 |
| బొంబాయి మెయిలు | రా. 9 10 | ఉ. 6 5 |
| ,, ఎక్స్‌ప్రెస్ | ఉ. 7 40 | రా 6 40 |
| రేణిగుంట ప్యాసింజరు | సా 5 50 | ఉ. 9 50 |
| బెంగ్లూరు మెయిలు | రా. 8 45 | ఉ. 6 20 |
| బెంగ్లూరుప్యాసింజరు | ఉ. 8 0 | రా. 8 30 |
| బెంగ్లూరు ప్యాసింజరు | రా. 9 30 | ఉ. 5 35 |

సెంట్రల్ యస్. ఐ. రైల్వే

| | | |
|---|---|---|
| నీలగిరి ఎక్స్‌ప్రెస్ | రా. 8 10 | ఉ. 6 35 |
| మ-కొ. ఎక్స్‌ప్రెస్ | రా. 7 05 | ఉ. 7 15 |
| ఎగ్మూరు ఇండోసీలోనుఎక్స్‌ప్రె | రా. 8 20 | ఉ. 8 0 |
| తిరుచినాపల్లి ప్యా॥ | ఉ. 8 15 | సా. 6 4/5 |
| మధురపాల్ఘాట్-ప్యాసిం | రా 10 35 | ఉ. 6 5 |
| కార్డులైను తిరువేంద్రంఎక్స్‌ప్రెస్ | రా. 7 30 | ఉ. 7 10 |
| బీచి కంజీవరంప్యాసింజరు | సా. 5 55 | ఉ. 9 30 |

## మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 7:

వేరుపెసర: (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా గిడంగులు) క్రొత్తరకం మెషినుపప్పు రిలాఆఫీసు వెం 58-12-0 వేరుపెసర గూడ వె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి చెక్కురకం 145-0-0 147-0-0 ఎక్సుపెల్లర్ (పీల్చ్ బాక్సుతో సహా) 160-0-0 పెంకాయమూడె 38 పౌనుగల రబ్బా 1-కి స్టాకులేదు కొబ్బరి కాయలు (పిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరీ) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనుబరువు 200-0-0. దక్కెర: కాన్పూరు 52-6-0 53-1-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరసం 1 కి (పల్లరధర) 50-8-0 పెట్లా బంగారు తుం 73-14-0. ఏమువెండి తుమ 100-కి (రెడి) 132 8-0 తుం వెండి 1-కి 1-5-6 పేల్చటాక్సు ప్రత్యేకం.

లండన్ వెండి మార్కెటు

లండన్, ఏప్రిల్ 6:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.

| | నిన్నటి ధర | నేటి ధర |
|---|---|---|
| హాజరు | 25 1/8 | 25 1/8 |
| పాయిదా | 25 1/8 | 25 1/8 |

బంగారు

నున్నితమైన బంగారుకడ్డీల పొన్ను 1-కి

| | | |
|---|---|---|
| హాజరు | పౌ. 8-8-0 | పౌ. 8-8-0 |

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, ఏప్రిల్ 6:

న్యూయార్కు దూది: మే 22.19 / 22.19 జూన్ 21.97 / 21.97 అక్టోబరు 21.53 / 21.53 డిసెంబరు 21.45 / 21.45 జనవరి 21.38 / 21.38 మార్చి 21.36 / 21.36 మే 21.27 21.27 జూలై 21-05/21-05.

| అక్టోబరు | |
|---|---|
| మిడ్లింగ్ హాజరు | 22.53 |
| జూలై (గరిష్టధర) | 21.97 |
| (కనిష్టధర) | 21 94 |

జూలై వాయిదా ధరలు

| | |
|---|---|
| నేటిప్రారంభం వెం | 21.95 |
| నిన్న .. | 21.93 |
| నేడు ముగింపు వెం | 21.97 |
| నిన్న .. | 21.94 |

## హిందూస్తాన్ వర్షాతపాలు

4 ఏప్రిల్ న ఉదయం 8 గం॥కు

| | | అ. క. వ. |
|---|---|---|
| అలహాబాద్ | ... | 97 69 — |
| బొంబాయి | ... | 98 74 — |
| కలకత్తా | ... | 95 77 — |
| కాన్పూర్ | ... | 95 69 — |
| కటక్ | ... | 99 80 — |
| డార్జిలింగ్ | ... | 63 54 — |
| ఢిల్లీ | ... | 90 69 — |
| జబ్బాబాద్ | ... | 92 56 — |
| జేరాదూన్ | ... | 87 57 — |
| కరాచీ | ... | 82 68 — |
| లాహోరు | ... | 85 56 — |
| లక్నో | ... | 99 64 — |
| నాగ్పూర్ | ... | 106 77 — |
| పాట్నా | ... | 100 70 — |
| పెషావర్ | ... | 84 00 — |
| షిల్లాంగ్ | ... | 80 62 — |
| సిమ్లా | ... | 64 46 — |
| మద్రాసు | ... | 90 78 — |

గమనిక: కనకసీసము - ఎండపెడిని చెలుపును వజ్రవర్షము.


ఈ బ్బ సము
ప్రసిద్ధిచెందిన చిత్రకోట బట్టనవధూరిక. నిత్య మంత్రముద్వారా తయారైనది. 27-4 45 పొల్లము నాడు వాడితే ఒక చౌరాడుతోనే బట్టనవ్యాధి నిమ్మళించును. ఖరీదు రు. 3—6—0.
SREE SANT SEWA ASHRAM,
P. O. Chitrakot. U. P.

ఆహా! ఎంత గొప్ప చిత్రము
ఈ చిత్రమును చూచినవారెల్లరూ చెప్పుకొనుమాటే యిది
వీరు స్వయముగా వచ్చిచూచినచో తెలియును
ప్రభాకర్ ప్రొడక్షన్సు
కర్ణ (హిందీ)
పృథ్వీరాజ్, సాహుమోడక్, దుర్గాకోటె, తదితరులు పాల్గొన్న చిత్రం
డైరెక్షన్: బి. జి. పండార్కర్
వెల్లింగ్టన్ మౌంట్‌రోడ్, మద్రాసు
థియేటరులో ప్రతిఆటకు జనులు తండోపతండముగ వచ్చుచున్నారు.

WANTED AGENTS
"స్వాన్" స్నో, "హంస" హెరాయిల్, గుడ్డల సోపులు, పౌడర్లు, మొదలయిన వస్తువులకు
ఏజంట్లు కావలెను
Apply to:
P. N. GURUVAPPA & CO.,
Post Box No. 521,
(35, Mint St.), Madras,


ఓం శ్రీమత్ సద్గురు శివాయనమః తత్సత్ ధర్మ సంస్థాపనము

## సప్తమ శ్రీరామ మహాయాగము ఆహ్వానపత్రిక

జగత్ కల్యాణము 40 దినములు

సప్త గోదావరితీరము, దక్షిణకాశి, ద్రాక్షారామము, శ్రీరామరాజ్యం "సంభవామి యుగేయుగే"

1. ఓం. స్వస్తిశ్రీ చాంద్రమాన పార్థివ సంవత్సర నిజవైత్ర శుక్ల సప్తమీ గురువారం రాత్రి తెల్లవారుఝామున తత్కాల నవమీ శుక్రవారం పుష్యనక్షత్ర యుక్త మీనలగ్నమందు నూర్యోదయాది ఘ॥ 53 లకు 5 గంటలకు ఆరంభమై వైశాఖ బహుళ తదియ బుధవారం ఉత్తరాషాఢ నక్షత్ర ప్రథమచరణమందు సూర్యాస్తమ మానంతరము ఘ॥ 4-2 విఘడియలకు రాత్రి గం॥ 8 పూర్ణాహుతి అవబృదాది యాగానంత క్రియలు పూర్తియగును. (అనగా 20-4-1945 మొదలు 30-5-1945 రాత్రివరకు) యీ సప్తమ శ్రీరామ మహాయాగము 40 దినములై నుదహరించిన దివ్యక్షేత్రమున జగత్ కల్యాణము కోరి శంకరుడు శక్తి సహితుడై సీతారాములై జరిపించెదరు.

2. ఇదివరకు 1939 లో శ్రీ విజయనగరమున, 1940 లో గోదావరితీరమున పాలకొల్లులోను, 1941, 1942, 1943, 1944 సంవత్సరములలో ప్రతి సం॥రము 40 దినములు చొప్పున విజయనగర రాజ్యములో పద్మనాభగిరియందు, గోమతీతీరమున, రామచంద్రస్థానములో జరమేశ్వరుని పరాశక్తి ఆజ్ఞచేత యీ భరతవర్షమున ఆంధ్రదేశీయులవలన విక్షేపము పడక జరిపించియున్నాము. మన ప్రభుత్వము అన్నివిధములచేతను మా